ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 03.08.2025 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలో 20 వేల ఎకరాలకు నీరందిచ్చే ముర్మూరు ఎత్తిపోతల పథకాన్ని మరికాసేపట్లో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , తుమ్మల నాగేశ్వర రావు ప్రారంభిస్తారు.

2. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతికి పాల్పడిన వారందరిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ డిమాండ్ చేశారు.

3. రాష్ట్ర కేబినెట్ సమావేశం రేపు జరుగుతుంది.

4. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు భారీగా వరదనీరు వచ్చి చేరుతుండటంతో.. 17 క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు.

ఎత్తిపోతల పథకం:

పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలో 20 వేల ఎకరాలకు నీరందిచ్చే ముర్మూర్ ఎత్తిపోతల పథకాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , తుమ్మల నాగేశ్వర్ రావు , పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరికాసేపట్లో ప్రారంభిస్తారు. ఈ పథకం ద్వారా అంతర్గం , పాలకుర్తి మండలాల్లోని 11 గ్రామాల చివరి ఆయకట్టు వరకు రైతులకు లబ్ధి చేకూరనుంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి రామగుండం ప్రాంత రైతులకు సాగు నీటిని అందించేందుకు ఏడేళ్ల క్రితం చేపట్టిన రామగుండం ఎత్తిపోతల పథకం పనులు పూర్తయి రైతుల కల సాకారం అయింది.

PTC పెద్దపల్లి జిల్లా

కాళేశ్వరం పేరుతో దోపిడి :

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతికి పాల్పడిన వారందరిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు , మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ప్రాజెక్టు పేరు మార్చి , అంచనాలు మార్చి పలు అవకతవకలకు పాల్పడ్డారని , లోపభూయిష్టంగా ప్రాజెక్టు నిర్మాణం జరిగిందని ఆమె ఆరోపించారు.

DK ARUNA, BYTE

PTC, మహబూబ్ నగర్

కేబినెట్ సమావేశం:

తెలంగాణ క్యాబినెట్ సమావేశం రేపు హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రెటేరియట్ లో జరగనుంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.క్యాబినెట్ సమావేశం సందర్భంగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల

స్పెషల్ చీఫ్ సెక్రెటరీలు , ప్రిన్సిపల్ సెక్రెటరీలు , సెక్రెటరీలు తమతమ హెడ్ క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆ ప్రకటనలో కోరారు.
డెస్క్

భట్టి విక్రమార్క:

తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ ఉదయం వనపర్తి జిల్లా సోమశిలలోని అతి పురాతన శివాలయంలో పూజలు నిర్వహించారు. కొద్దిసేపు ఆయన సోమశిల కూడలిలో ప్రజలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి తదితరులు పాల్గొన్నారు.
PTC, వనపర్తి జిల్లా

హ్యాండ్లూమ్ డే
జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని వారం రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్ లోని మాదాపూర్ శిల్పారామంలో హ్యాండ్లూమ్ డే ఉత్సవాలలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఈరోజు పాల్గొన్నారు.
డెస్క్

పాదయాత్ర:
రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ,కాంగ్రెస్ పార్టీ AICC ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ లు , ఈ రోజు ఆదిలాబాద్ జిల్లా , ఖానాపూర్ మండలం బాధన్ కుర్తి గ్రామంలో జన హిత పాదయాత్ర లో పాల్గొంటున్నారు.
పీటీసీ, ఆదిలాబాద్

పోలీస్ డ్యూటీ మీట్:

వృత్తి లో నైపుణ్యం సాధించిప్పుడే ప్రజలకు న్యాయం అందించగలమని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, డాక్టర్ జితేందర్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో మామునూర్ వేదికగా మూడు రోజులపాటు నిర్వహించిన , రెండవ తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ నిన్న రాత్రి ఘనంగా ముగిసింది. ఈ ముగింపు వేడుకలకు రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ , జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా అతిధులుగా హాజరయ్యారు. వివిధ విభాగాలలో ఛాంపియన్ షిప్ సాధించిన పోలీస్ విభాగాలకు ట్రోఫీలను ప్రధానం చేశారు. ఈ పోటీల్లో అత్యధిక మెడల్స్ సాధించిన సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫీని డీజీపీ చేతుల మీదుగా అందుకుంది. జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా మాట్లాడుతూ.... త్వరలోనే జైళ్ళ విభాగంలో కూడా రాష్ట్రస్థాయిలో డ్యూటీ మీట్ నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు.

PTC, వరంగల్

పశుకళ్యాణ్ సమితి:

కేంద్ర ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగా పశు కళ్యాణ్ సమితిని ఏర్పాటు చేయాలని రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు.

జిల్లాలోని పశువుల ఆరోగ్యస్థితిగతులను మెరుగుపర్చడం , వెటర్నరీ ఆసుపత్రుల అభివృద్ధి , ఆధునికీకరణకు కృషి చేయడం ఈ సమితి లక్ష్యం. పశు వైద్య కార్యక్రమాల నిర్వహణలో సహకారం అందించడం, పశువైద్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం , ప్రజలను విస్తృతంగా పాలనలో భాగస్వాములుగా చేయడమే లక్ష్యంగా పశు కళ్యాణ్ సమితి పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ :

హైదరాబాద్ లోని బేగంపేట, రామంతాపూర్‌లలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూళ్లలో 2025–26 విద్యా సంవత్సరానికి గిరిజన విద్యార్థుల ను ఒకటో తరగతిలో చేర్చుకునేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు గిరిజన శాఖ జిల్లా అభివృద్ధి అధికారి నాగిరెడ్డి ఈ ఓ ప్రకటనలో తెలిపారు. 2018 జూన్ నుండి 2019 మే 31 మధ్య జన్మించిన విద్యార్థులు అర్హులు.

అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 8 సాయంత్రం 5 లోపు గిరిజన అభివృద్ధి కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుంది. విద్యార్థుల ఎంపికను ఈ నెల 12న కలెక్టరేట్‌లో డ్రా పద్ధతిలో నిర్వహిస్తారు. మరిన్ని వివరాలకు 98497 04132 నంబరుకు సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు. –

పీటీసీ, యాదాద్రి భువనగిరి

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు:

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టుకు 2లక్షల 15 వేల క్యూసెక్కుల నీరు వస్తుండగా.. నిన్న రాత్రి వరద ప్రవాహం పెరిగినట్లు ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు అధికారులు తెలిపారు. దీంతో ప్రాజెక్టు 17 క్రస్టుగేట్లను ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో ప్రస్తుతం 7.817 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

PTC, గద్వాల జిల్లా

పంట పెట్టుబడి :

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , వారణాసిలో జరిగిన కార్యక్రమంలో 20వ విడత ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి డబ్బులు విడుదల చేయడం పట్ల మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన రైతులు ఆనందం వ్యక్తం చేశారు.. ఆకాశవాణితో మాట్లాడుతూ లబ్దిదారుడు శ్రీనివాస్ ,

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా వచ్చిన డబ్బులు తమకు పంట పెట్టుబడులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు.

బైట్ : శ్రీనివాసులు, లబ్దిదారుడు

పీటీసీ, రవికుమార్, మహబూబ్ నగర్

కిసాన్ సమ్మాన్ : SOUND BYTE 2

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సహాయం , తనకు పంట పెట్టుబడికి ఉపయోగపడుతున్నదని రాజన్న సిరిసిల్ల జిల్లా
వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామానికి చెందిన రైతు దామరపల్లి మల్లేశం చెప్పారు.
ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ ఆయన..

బైట్: మల్లేశం

పీటీసీ, రాజన్న సిరిసిల్ల జిల్లా

వడ్డీ చెల్లింపు:

రాజన్న సిరిసిల్ల జిల్లాలో రుణాలు సక్రమంగా తిరిగి చెల్లించిన మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల ఖాతాల్లో తిరిగి వడ్డీని జమ చేసినట్టు అధికారులు తెలిపారు.ప్రభు త్వం నుంచి వచ్చిన వడ్డీతో వారికి ఆర్థికభారం తగ్గు తోందని మూడేళ్లుగా రుణాలు తీసుకుని అసలు , వడ్డీ సక్రమంగా చెల్లించిన సంఘాలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన వడ్డీ బకాయిలు విడుదల అయ్యాయని అధికారులు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 8వేలా 552 స్వయం సహాయక సంఘాలకు ఆరునెలల బకాయి డబ్బులు వారి ఖాతాల్లో జమ చేశామని అధికారులు తెలిపారు.
పిటిసి, రాజన్నసిరిసిల్ల

అవయవదానం –రన్:

అవయవదానంపై హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో ఈరోజు అవగాహన పరుగు నిర్వహించారు. సంజీవయ్య పార్కు నుంచి ప్రారంభమైన 10కె, 5కె రన్‌ను మోహన్ ఫౌండేషన్ ప్రతినిధులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నగరవాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ ఈ రన్‌కు హాజరై అవయవదానం ఆవశ్యకతను వివరించారు.

డెస్క్

సిపిగెట్

రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల పరిధిలో ఎం.ఎ , ఎం.కాం, ఎం.ఎస్.సి తదితర కోర్సులలో ప్రవేశానికి నిర్వహించే సిపిగెట్ పరీక్షలు రేపటి నుంచి ఈనెల 11 వరకు జరుగుతాయి. మొత్తం 44 సబ్జెక్టులలో ఈ పరీక్షలు నిర్వహిస్తారు.ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 63 వేలా 100 మంది దరఖాస్తు చేసుకున్నట్టు సిపిగెట్ కన్వీనర్ పాండురంగారెడ్డి తెలిపారు.

పి.ఎన్

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు:

రాష్ట్రంలో 9 ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనాలు నిర్మించనున్నట్టు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.హైదరాబాద్ లో రెండు చోట్ల , రంగారెడ్డి జిల్లాలో మూడు చోట్ల , మేడ్చల్ –మల్కాజ్ గిరి జిల్లాలో మూడు చోట్ల , సంగారెడ్డి , పటాన్ చెరులకు కలిపి ఒక చోట మొత్తం 9 ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనాలు నిర్మించనున్నారు.

డెస్క్

## పింగళి వెంకయ్య పురస్కారం:

స్వాతంత్ర్య సమరయోధులు , నాగర్ కర్నూలు పట్టణానికి చెందిన గోవిందరాజు వెంకటసుబ్బరావుకు నిన్న హైదరాబాద్ లో జరిగిన ఓ కార్యక్రమంలో పింగళి వెంకయ్య వంశీ స్మారక పురస్కారాన్ని అందజేశారు. హర్యానా మాజీ గవర్నర్ దత్తాత్రేయ చేతుల ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

PTC, నాగర్‌కర్నూల్ జిల్లా